ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది: 25.07.2026 సమయం: 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. పరీక్షా విధానంలో సంస్కరణలు, పరీక్షా పేపర్ లీక్‌లను నివారించే చర్యలపై తమ డిమాండ్ల విషయమై సీజేపీ ప్రతినిధి బృందంతో కేంద్ర ప్రభుత్వం ఈరోజు మరో విడత చర్చలు జరపనుంది
2. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద విద్యార్థులపై జరిగిన లాఠీచార్జ్ ను నిరసిస్తూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ సాయంత్రం హైదరాబాద్‌లోని నెక్లెస్ రోడ్‌లో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించనున్నారు.
3. ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని ఆలోచనలను దేశ, విదేశాల ప్రజలతో పంచుకునే మన్ కీ బాత్ ప్రసంగం రేపు ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారం అవుతుంది.
4. రాష్ట్రంలో రుతుపవన వాతావరణం చురుగ్గా ఉందని, ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఈరోజు నుంచి మూడు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.

--------------------------------

**సీజేపీ**

పరీక్షా విధానంలో సంస్కరణలు పరీక్షా పేపర్ లీక్‌లను నివారించే చర్యలపై తమ డిమాండ్ల విషయమై సీజేపీ ప్రతినిధి బృందంతో ప్రభుత్వం ఈరోజు మరో విడత చర్చలు జరపనుంది. అంతకుముందు, కేంద్ర మంత్రులు జె.పి. నడ్డా డాక్టర్ జితేంద్ర సింగ్ నిన్న న్యూఢిల్లీలో సీజేపీ ప్రతినిధి బృందాన్ని కలిశారు. సమావేశం తరువాత మీడియాతో మాట్లాడుతూ, పరీక్షా విధానంలో సంస్కరణలకు సంబంధించి సీజేపీ డిమాండ్లను సమావేశంలో ఓపికగా విన్నామని

శ్రీ నడ్డా చెప్పారు. పరీక్షా పేపర్ లీక్‌లను అరికట్టడానికి సీజేపీ మూడు ప్రధాన డిమాండ్లను ముందుంచడంతో పాటు కొన్ని సంస్కరణలను కూడా సూచించిందని నడ్డా తెలిపారు.

**ఎస్ఎస్డీ**

--------------------------------

**నిరసన-సీఎం**

ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద విద్యార్థులపై లాఠీ ఛార్జ్ ఘటన...కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా నేడు హైదరాబాద్‌లోని నెక్లెస్ రోడ్‌లో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించనున్నారు. సాయంత్రం 6:30 గంటలకు పీపుల్స్ ప్లాజా నుండి ఇందిరాగాంధీ విగ్రహం వరకు వరకు ఈ నిరసన కార్యక్రమం సాగనుంది. ఈ ర్యాలీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్వయంగా పాల్గొననున్నారు. వీరితో పాటు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు కూడా హాజరుకామున్నారు.

**పీటీసీ - హైదరాబాద్**

------------------------------------

**AMRARNATH**

అమర్‌నాథ్ యాత్ర నేటి నుంచి పునఃప్రారంభమైంది. జమ్ములోని భగవతినగర్ బేస్ క్యాంప్ నుంచి  తొలి విడతగా జమ్ము నుంచి బాల్తాల్ బేస్ క్యాంప్‌కు భక్తులు వెళ్తున్నారు.

**NSD**

--------------------------------

**Orbital-class rocket Vikram-1 Mission Agaman**

చారిత్రాత్మక విక్రమ్ వన్ మిషన్ విజయవంతం కావడంలో ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం మాధాపురం గ్రామానికి చెందిన మోర్తాల నరేందర్ రెడ్డి కీలక బృంద సభ్యుడిగా తన సేవలందించారు. స్కైరూట్ ఏరోస్పేస్ లో అయిదున్నరేళ్లుగా పని చేస్తున్న ఆయన... 20 మంది సభ్యులున్న ఇంటిగ్రేషన్ అండ్ టెస్టింగ్ బృందానికి లీడర్ గా వ్యవహరిస్తున్నారు. లాంచ్ వెహికల్ ఇంటిగ్రేషన్, లిక్విడ్ ప్రొపల్షన్ సిస్టమ్స్, టెస్టింగ్, లాంచ్ అపరేషన్స్ లో నరేందర్ రెడ్డి కి మంచి నైపుణ్యం ఉంది. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి ఆకాశవాణితో మాట్లాడుతూ...

**Byte...**

అమెరికా,  చైనా తర్వాత ప్రైవేట్ సంస్థ అభివృద్ధి చేసిన రాకెట్ ను కక్ష్యలోకి పంపిన మూడో దేశంగా భారత్ నిలిచిన విషయం తెలిసిందే.

**PTC, khammam**

---------------------------------

**THOLI EKADASI**

ఇవాళ తొలి ఏకాదశి సందర్భంగా వైష్ణవ ఆలయాల్లో భక్తులు బారులు తీరారు. హిందూ చంద్రమాన కేలండర్ ప్రకారం ఆషాఢ మాసంలో వచ్చే శుక్ల పక్ష ఏకాదశినే 'తొలి ఏకాదశి' అంటారు.

మంచిర్యాల జిల్లాలో తొలి ఏకాదశి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి. చెన్నూరు పంచకోశ ఉత్తరవాహిని గోదావరి తీరం, ప్రాణహిత నది తీర ప్రాంతాల్లో తెల్లవారుజాము నుంచే భక్తులు పవిత్ర పుణ్యస్నానాలు ఆచరించారు. అనంతరం గంగాదేవికి ప్రత్యేక పూజలు, దివ్య హారతులు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

ఆసిఫాబాద్ జిల్లాలో తొలి ఏకాదశి వేడుకలు ప్రజల ఘనంగా నిర్వహించుకుంటున్నారు. కేస్లాపూర్ హనుమాన్ ఆలయంలో స్థానిక ఎమ్మెల్యే కోవలక్ష్మి దంపతులు, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, రామాలయంలో డిసిసి అధ్యక్షురాలు సుగుణ, కాగజ్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే కోనప్ప దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లాలోని నంబాల, గంగాపూర్, టోంకిని, ఈస్గాం ఆలయాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి.

తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని జగిత్యాల జిల్లాలోని ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం, కొండ గట్టు ఆంజనేయ స్వామి ఆలయంలో స్వామివార్లకు అర్చకులు వేదపండితులు పంతామృత పంచ ఉపనిషత్తులతో ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు.

**పీటీసీలు, మంచిర్యాల, అసిఫాబాద్, జగిత్యాల**

------------------------------------

**సంజయ్ జాజు**

ఆగస్టు 30 నాటికి ప్రభుత్వ, రెసిడెన్షియల్, కేజీబీవీ, మోడల్ పాఠశాలల విద్యార్థులందరికీ రెండు జతల నాణ్యమైన యూనిఫాంలను అందించేలా కుట్టు పనులను పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు కలెక్టర్లను ఆదేశించారు. నిన్న సాయంత్రం హైదరాబాద్ నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్లో యూనిఫాంల కుట్టు పనుల పురోగతి, సీజనల్ పరిస్థితులు, ప్రత్యామ్నాయ పంటలపై సమీక్షించారు.

**డెస్క్**

-------------------------------

**సంగారెడ్డి**

సంగారెడ్డి జిల్లాలో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియకు రాజకీయ పార్టీలు సహకరించాలని కలెక్టర్ ప్రతీక్ జైన్ కోరారు. కలెక్టరేట్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు 74 శాతం ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ పూర్తయిందని తెలిపారు. నారాయణఖేడ్ 87 శాతం, ఆందోల్ 83 శాతం, జహీరాబాద్ 78 శాతం, సంగారెడ్డి 74 శాతం, పటాన్‌చెరు 58 శాతం ప్రగతి సాధించాయని, 95 శాతం లక్ష్యసాధనకు అందరూ కలిసిరావాలని పిలుపునిచ్చారు.

**పీటీసీ, సంగారెడ్డి**

---------------------------------

**జగిత్యాల వ్యవసాయం**

ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నందున రైతులు వరికి బదులు ఆరుతడి పంటల సాగుపై దృష్టి పెట్టాలని జగిత్యాల జిల్లా వ్యవసాయాధికారి భాస్కర్ సూచించారు. అధికారులతో నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడుతూ, కంది, మొక్కజొన్న, పెసర, వేరుశెనగ వంటి పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలని, నాణ్యమైన విత్తనాలు సకాలంలో అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**పీటీసీ, జగిత్యాల**

----------------------------------

**ఆసిఫాబాద్-వన మహోత్సవం**

ఆసిఫాబాద్ జిల్లాలో వన మహోత్సవ కార్యక్రమం కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి దత్తరావు మాట్లాడుతూ... పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు.

**పీటీసీ, ఆసిఫాబాద్**

-----------------------------------

**మహబూబాబాద్**

ఎల్‌నినో ప్రభావంతో తక్కువ నీటితో సాగు చేసే ఉద్యాన పంటలకు రైతులు ప్రాధాన్యం ఇవ్వాలని మహబూబాబాద్ జిల్లా ఉద్యానవన అధికారి జినుగు మరియన్న సూచించారు. నీటి పొదుపు కోసం బిందు, తుంపర సేద్య విధానాలను పాటించాలని ఆయన ఆకాశవాణి ప్రతినిధితో చెప్పారు.

**బైట్ - జినుగు మరియన్న**

**పీటీసీ, మహబూబాద్**

-------------------------------

**ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి**

నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని నెల్లికొండ వ్యవసాయ మార్కెట్‌లో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు.

**పీటీసీ – నాగర్ కర్నూల్**

-------------------------------

**దిగువ మానేరు**

ఎల్ నినో ప్రభావం అధికంగా ఉన్నప్పటికీ కరీంనగర్ దిగువ మానేరు జలాశయం ద్వారా ప్రజలకు ఈ సంవత్సరం త్రాగు నీటికి ఇబ్బందులు లేకుండా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు కరీంనగర్ సర్కిల్ నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజనీర్ సత్యనారాయణ రెడ్డి తెలిపారు. ఆయన మా ఆకాశవాణి ప్రతినిధి హనుమండ్ల సంపత్ కుమార్ తో మాట్లాడుతూ...

**బైట్ - సత్యనారాయణ రెడ్డి**

**పీటీసీ - కరీంనగర్**

----------------------------------------

**MAN KI BATH**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని ఆలోచనలను దేశ, విదేశాల ప్రజలతో పంచుకునే మన్ కీ బాత్ ప్రసంగం రేపు ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారం అవుతుంది. ఇది ప్రతినెలా ప్రసారమయ్యే రేడియో కార్యక్రమంలో 136 సంచిక. హిందీ ప్రసంగం ముగిసిన వెంటనే తెలుగు అనువాదం ప్రసారం అవుతుంది. తిరిగి రాత్రి 8 గంటలకు తెలుగు అనువాదం పున ప్రసారమవుతుంది.

**ఎస్ఎస్డీ**

-----------------------------------

**ప్రధానమంత్రి కిసాస్ సమ్మాస్**

ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం నిధులు తనకు వ్యవసాయ అవసరాలకు ఉపయోగపడుతున్నాయని, రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం మూడపల్లి గ్రామానికి చెందిన లబ్ధిదారు చింతపంటి అజయ్ కుమార్ చెప్పారు. ఆకాశవాణితో ఆయన మాట్లాడుతూ...

**బైట్ - చింతపంటి అజయ్**

**పీటీసీ – రాజన్న సిరిసిల్ల**

----------------------------------

**వాతావరణం**

రాష్ట్రంలో రుతుపవన వాతావరణం చురుగ్గా ఉందని, ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఈ రోజు నుంచి మూడు రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ముఖ్యంగా ఆదిలాబాద్, కొమరం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, జగిత్యాల, నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలో కొన్నిచోట్ల వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం వెల్లడించింది.

**పీఎస్**

--------------------------------

**మంచిర్యాల**

మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలం ఎసన్వాయిలో పోలీసులు, ఎక్సైజ్ శాఖ సంయుక్తంగా నిర్వహించిన తనిఖీల్లో వెయ్యి లీటర్ల బెల్లపు పానకం ధ్వంసం చేయగా, 30 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నారు. తొమ్మిది మందిపై కేసులు నమోదు చేసి, పత్రాలు లేని 35 వాహనాలను సీజ్ చేసినట్లు ఏసీపీ వెంకటేశ్వర్లు తెలిపారు.

**పీటీసీ - మంచిర్యాల**

--------------------------------

**నషా ముక్త్ భారత్ -వరంగల్**

మై భారత్, కేంద్ర యువజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నషా ముక్త్ భారత్ కింద హన్మకొండ పింగళి మహిళా కళాశాలలో జులై 28న సాంస్కృతిక, సృజనాత్మక పోటీలు నిర్వహిస్తున్నారు.

**పీటీసీ - వరంగల్**

--------------------------------

**శానిటేషన్**

మహబూబాబాద్ జిల్లాలోని గురుకుల పాఠశాలలు, కళాశాలల వసతి గృహాల్లో 2026-27 విద్యా సంవత్సరానికి స్వీపింగ్, శానిటేషన్ నిర్వహణకు అర్హత గల ఏజెన్సీల నుంచి టెండర్లు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కోఆర్డినేటర్ ఉమామహేశ్వరీ తెలిపారు.

**పీటీసీ, మహబూబాబాద్**

---------------------------------

**సిరిసిల్లా-ఎస్పీ**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే పోలీస్ సిబ్బందికి క్రమశిక్షణతో మెరుగైన సేవలు అందించాలని సూచించారు. జిల్లా కార్యాలయంలో వీక్లీ పరేడ్ పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, సిబ్బంది నిబద్ధతతో ప్రజల మన్ననలు పొందాలని, ఆరోగ్య శ్రద్ధతో పాటు విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

**పీటీసీ, సిరిసిల్లా**

-------------------------------